మహా సిటీ

World Digital News Portal For NRI Telugus


# నమస్తే NRI .నెట్

ఫిబ్రవరి, 2022 సంపుటి 11, సంచిక 9

www.namastenri.net



యాదాద్రి ఆలయ పనులు సకాలంలో పూర్తవ్వాలి... 6పేజీలో...





## రామానుజుల బోధనలు నేటికీ అనుసరణీయం

3వ పేజీలో...



క్రేజీ హీరోయిన్ రష్మిక 13వ పేజీలో...



ఘనంగా టాంటెక్స్ సంక్రాంతి సంబరాలు 2022 10వ పేజీలో...



రీజినల్ రింగ్‌రోడ్డు 14వ పేజీలో...

TRIPURA
CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME





**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.


TRIPURA Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.





**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.



**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40 + acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

# రామానుజుల బోధనలు నేటికీ అనుసరణీయం

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ....216 అడుగుల భారీ రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ శ్రీరామనగరంలో నిర్వహిస్తున్న శ్రీరామానుజుల సహస్రాబ్ది సమారోహ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన 216 అడుగుల భారీ రామానుజాచార్యుల విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించి ప్రసంగించారు. జగద్గురు రామానుజాచార్యుల బోధనలు, ఆయన చాటిన ఆధ్యాత్మిక చైతన్యమే వేల ఏళ్ల బానిసత్వంలోనూ భారతీయులను చైతన్యవంతులుగా నిలిపాయని శ్లాఘించారు. ఆయన చూపిన మార్గం ప్రపంచానికే ఆదర్శమని చెప్పారు. నాటి స్వాతంత్ర్య పోరాటం అధికారం, హక్కుల కోసమే కాకుండా వేల ఏళ్ల సంస్కృతి పరిరక్షణ కోసం జరిగిందని తెలిపారు. ఆ పోరాటంలో పాటించిన ఆధ్యాత్మిక, మానవీయ విలువలు మనకు రామానుజాచార్యుల వంటి వారి బోధనల నుంచే లభించాయన్నారు. ప్రస్తుతం స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను, పోరాట యోధులను గుర్తు చేసుకుంటూ 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరిట జరుపుకొంట ఎన్నామని గుర్తు చేశారు.ఆయన విలువలు, ఆదర్శాలే మార్గం.. "రామానుజులు దక్షిణాదిలో జన్మించినా ఆయన బోధనలు అన్నమాచార్యులు, కనకదాసు మొదలుకుని తులసీదాస్, కబీర్‌దాస్ వంటి సాధు సంతుల ఉపదేశాలు, సందేశాల ద్వారా దేశమంతటా విస్తరించి ఏకత్వాన్ని బోధించాయి. ఆయనను పరమ గురువుగా చిరస్థాయిలో నిలిపాయి. రామానుజులు తన బాగు కంటే జీవకోటి సంక్షేమానికే ఎక్కువ ఆరాటపడ్డారు. ఎంతో శ్రమకోర్చి నేర్చుకున్న గురుమంత్రాన్ని రహస్యంగా ఉంచాలనే గురువు మాటను కాదని.. తాను నరకానికి వెళ్లినాసరే మిగతా వారికి మేలు కలగాలనే ఉద్దేశంతో ఆలయ శిఖరంపైకి ఎక్కి అందరికీ మంత్రాన్ని ఉపదేశించారు. జగద్గురు రామానుజాచార్యుల బోధనలు ప్రపంచానికి మార్గనిర్దేశం కావాలని కోరుకుంటున్నాను. గురువు ద్వారానే మనకు జ్ఞానం లభిస్తుంది. ఇది భారతీయ సాంప్రదాయం. మనం అనుసరిసున్న విలువలు, ఆదర్శాలు యుగయుగాలుగా మానవాళికి దిశానిర్దేశం చేస్తూ వస్తున్నాయి. ఆ విలువలు, ఆదర్శాలను మనం ఈరోజు రామానుజాచార్యుల విగ్రహ రూపంలో ఆవిష్కరించుకుంటున్నాం. రామానుజుల మార్గం రాబోయే సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేయడమే కాకుండా ప్రాచీన భారతీయతను కూడా బలోపేతం చేస్తుంది. అంబేద్కర్ వంటివారు రామానుజాచార్యులను ప్రశంసించడంతోపాటు ఆయన బోధనల నుంచి నేర్చుకోవాలని అనేవారు. మన దేశంలో పూర్వకాలం నుంచీ వివిధ వాదాలు, సిద్ధాంతాలను విశ్లేషించి స్వీకరించడమో, తిరస్కరించడమో కాకుండా.. అందులోని మంచిని వివిధ



రూపాల్లో ఆచరించే సాంప్రదాయం ఉండేది. అదే రీతిలో రామానుజాచార్యులు కూడా అద్వైత, ద్వైత సిద్ధాంతాలను సమ్మిళితం చేసి విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించారు. తన బోధనల్లో కర్మ సిద్ధాంతాన్ని ఉత్తమ రీతిలో ప్రస్తావించడంతోపాటు స్వయంగా తన పూర్తి జీవితాన్ని అందుకోసమే సమర్పించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం చర్చిస్తున్న ప్రగతిశీలత, సామాజిక సమస్యల పరిష్కారం వంటి ఎన్నో అంశాలను రామానుజులు తన సంస్కృత, తమిళ గ్రంథాల్లో ఎప్పుడో లేవనెత్తారు.

సమానత్వాన్ని బోధిస్తున్న 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ'.. ఆదర్శాలు, సత్యం అనే ఆభరణాలు లేని గాంధీని, ఆయన లేని స్వాతంత్ర్య పోరాటాన్ని మనం ఊహించలేం. హైదరాబాద్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' ఏకత్వాన్ని.. రామానుజాచార్యుల 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ' సమానత్వాన్ని బోధిస్తున్నాయి. అధికారం లేదా బలం మీద కాకుండా ఏకత్వం, సమానత్వం, సమాదరణ అనే సూత్రాల మీద మనదేశం ఆధారపడి ఉంది. నేడు ఆవిష్కరించిన రామానుజుల విగ్రహం దేశవాసులకు నిరంతరం స్ఫూర్తినిస్తుంది.

**ప్రజల శ్రేయస్సే కోరుకునే ప్రధాని మన మోదీ – చినజీయర్ స్వామి**

మనుషులంతా ఒక్కటేననే స్ఫూర్తిని వెయ్యి సంవత్సరాలకు పూర్వమే రామానుజులు వ్యక్తపరిచారని.. ఆయన స్ఫూర్తిని మోదీ చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమంకోసం నిరంతరం ఆయన పాటుపడుతూ వారి శ్రేయస్సునే మోదీ లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారని చెప్పారు. వాల్మీకి రామాయణంలో ప్రజల సుఖసంతోషాల కోసం ప్రభువు చేసే త్యాగాలు, ధైర్య సాహసాలన్నీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీలో కనిపిస్తున్నాయి. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలు తలెత్తుకునేలా పాలన సాగిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో భారత్‌ను ముందు వరుసలో నిలిపేలా ఆయన కృషి చేస్తున్నారు. అందుకే నరేంద్ర మోదీకి మాత్రమే ప్రధాని స్థానం సరిపోలుతుంది. ప్రజా సంక్షేమం కోసం ఏయే పనులు చేయాలో మోదీకి తెలుసు. సమయానుకూలంగా వాటిని చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. రాజధర్మాన్ని అత్యంత స్పష్టంగా అమలు చేస్తున్నారు. సబ్‌కాసాత్– సబ్‌కా వికాస్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు అని చినజీయర్‌స్వామి ప్రశంసించారు.

**సమానత్వంతో ముందుకెళ్ళాలి – కిషన్ రెడ్డి**

మనుషులంతా సమానమేనని రామానుజులు వెయ్యేళ్ల కింద చాటి చెప్పారని, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ సమానత్వ సిద్ధాంతాన్ని అమలు చేస్తోందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కొందరు విచ్ఛిన్నకర కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, కానీ మనందరం రామానుజుల స్ఫూర్తితో సమానత్వంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. చినజీయర్ స్వామి ముచ్చింతల్‌లో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, ఈ సమతా స్ఫూర్తి కేంద్రం అంతర్జాతీయ స్థాయి దివ్యక్షేత్రంగా వెలుగొందుతుందని ఆకాంక్షించారు. మోదీ ప్రభుత్వం కాశీ క్షేత్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఐక్యతా విగ్రహం, హైదరాబాద్‌లో రామానుజాచార్యుల సమతామూర్తి విగ్రహం ఎంతో ప్రసిద్ధి చెందుతాయని చెప్పారు.





**సమతామూర్తి విగ్రహం అద్భుతం – ఎపి సిఎం వై.ఎస్. జగన్**

హైదరాబాద్‌లోని ముచ్చింతల్‌లోని శ్రీరామనగరంలో ఏర్పాటు చేసిన శ్రీరామానుజాచార్యుల సమతామూర్తి విగ్రహం అద్భుతమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శ్రీరామానుజాచార్యుల సహస్రాబ్ది వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్. జగన్ కూడా పాల్గొన్నారు. శ్రీలక్ష్మీనారాయణ హోమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. రామానుజుల విరాట్‌మూర్తిని, దివ్యదేశాలను సందర్శించు కున్నారు. దివ్యక్షేత్రం అద్భుతంగా రూపుదిద్దుకుందని, పట్టుదలతో గొప్ప క్షేత్రాన్ని రూపొందించారని చినజీయర్ స్వామిని కొనియాడారు. ఏపీ దేవాదాయ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులతో కలిసి వైఎస్ జగన్ సమతామూర్తి కేంద్రానికి వచ్చారు.



**భక్తి ఉద్యమంలో రామానుజాచార్యుల బాట గొప్పది– తెలంగాణ సీఎం కేసీఆర్**

భక్తి ఉద్యమంలో రామానుజాచార్యులు గొప్ప విప్లవం తీసుకొచ్చారని, మానవులంతా సమానమంటూ.. సమానత్వం కోసం వెయ్యేండ్ల క్రితమే ఎంతో కృషి చేశారని, తెలంగాణ వేదికగా తిరిగి వెయ్యేండ్ల తర్వాత ఆ మహామూర్తి బోధనలు మళ్లీ మరింత ప్రాచుర్యంలోకి రావడం, అవి మరో వెయ్యేండ్లపాటు ప్రపంచవ్యాప్తం కానుండటం మనందరికీ ఎంతో గర్వకారణమని కేసీఆర్ తెలిపారు. భగవంతుని దృష్టిలో మనుషులంతా సమానమేనని చాటిచెప్పిన శ్రీరామానుజా చార్యుల విరాట్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం హైదరాబాద్‌కే కాదు దేశానికే గర్వకారణమని చెప్పారు. ముచ్చింతల్ శ్రీరామనగరం వేదికగా ప్రారంభమైన శ్రీరామానుజ సహస్రాబ్ది మహోత్సవాలకు ముఖ్యమంత్రి హాజరై మాట్లాడారు.

# టిడ్కో లక్ష ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరలో...



ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గృహాలను రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్లు చేయనుంది. ఈ ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఆయా మున్సిపాలిటీల కమిషనర్లకు టిడ్కో ఎండీ ఆదేశాలు జారీచేశారు. సాధారణంగా మంగళ, శుక్రవారాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు తక్కువగా ఉంటాయి, ఆ రోజుల్లో టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేపట్టినట్లయితే సర్వర్లపై భారం ఉండదని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా లబ్ధిదారులకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ చార్జీలను మినహాయిస్తూ గత నెల 25న ప్రభుత్వం ఉత్తర్వులు (జీఓలు 27, 28, 29) జారీచేసింది. ఈ ఫీజుల మొత్తం సుమారు రూ. 800 కోట్ల నుంచి రూ. 1,000 కోట్లు ఉంటుందని అంచనా, ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదట నెల్లూరు, గుంటూరు, కర్నూలు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చేపట్టనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లుచేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లను ఆదేశించడంతో పాటు, అవసరమైన మార్గదర్శకాలను టిడ్కో ఎండీ ఇచ్చారు. టిడ్కో ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలో మొత్తం 2,62,216 ఇళ్లను నిర్మించ తలపెట్టారు. వీటిలో 300 చ.అడుగుల విస్తీర్ణంలో 1,43,600 యూనిట్లు, 365 చ.అ విస్తీర్ణంలో 44,304 యూనిట్లు, 430 చ.అ విస్తీర్ణంలో 74,312 యూనిట్లను నిర్మించారు. వీటిలో 300 చ.అ. విస్తీర్ణంలోని గృహాలను గతంలోనే లబ్ధిదారులకు ఒక్క రూపాయికే అప్పగించినప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్ చేయలేదు. అయితే, ఇప్పుడు 365, 430 చ.అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఇళ్లలో బ్యాంకు లింకేజీ పూర్తయిన వాటిని రిజిస్ట్రేషన్ చేయనున్నారు.


# యాదాద్రి ఆలయ పనులు సకాలంలో పూర్తవ్వాలి...

## ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం



యాదాద్రి ఆలయ పునఃప్రారంభ పనులను సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. ఈ మహాకార్యంలో ఎక్కడా చిన్న లోపం లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రులు, ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. మార్చి 21 నుంచి 28 వరకు మహా సుదర్శనయాగంతో ప్రారంభమై 28న అర్ధ రాత్రి ఆలయ పునఃప్రారంభ కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ సోమవారం యాదాద్రిలో విస్తృతంగా పర్యటించారు. ఆలయానికి మధ్యాహ్నం 1:38 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్న సీఎం 6 గంటలపాటు యాదాద్రిలో గడిపారు. ఇందులో 4 గంటలపాటు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిగతా సమయంలో ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలించారు. ముందుగా సీఎం కేసీఆర్ బాలాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో అర్చకులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు. తొలుత ఏరియల్ సర్వే ద్వారా ఆలయ పరిసరాలను సీఎం పరిశీలించారు. కల్యాణకట్ట, పుష్కరిణి పనులను పరిశీలించి మంత్రులకు, అధికారులకు పలుసూచనలు చేశారు. ఆపై ప్రత్యేక బస్సులో సీఎం ఆలయ నగరి పరిసరాలను రింగ్‌రోడ్డు మీదుగా కలియతిరుగుతూ పూర్తి కావస్తున్న, పూర్తయిన పనులను పరిశీలించారు. అలాగే కాలినడకన ఆలయం చుట్టూ తిరిగి అధికారులకు పలుసూచనలు చేశారు. మార్చి 21 నుంచి 75 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నిర్వహించనున్న మహా సుదర్శన యాగం ఏర్పాట్లను కేసీఆర్ పరిశీలించారు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అప్పగించారు. యాగశాల నిర్మాణాలకు సంబంధించిన నమూనాను ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి సీఎంకు వివరించారు. 108 యాగశాలల్లో ప్రధాన యాగశాలను తాటిఆకులతో, మిగతావి రేకులతో ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 21 నుంచి 28 వరకు ఘనంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃసంప్రోక్షణ జరగాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సౌకర్యాలలో ఎక్కడా లోపం ఉండకూడదన్నారు. అనంతరం భక్తులకు వసతుల కోసం బడ్జెట్ కేటాయించారు. మంగళవారం నుంచే ఆయా శాఖలు తమకు కేటాయించిన పనులను వెంటనే ప్రారంభించి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఆలయ ప్రధాన గోపురానికి బంగారు తాపడం పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇందుకోసం 120 కిలోల బంగారం అవసరమవగా ఇందులో 30 కిలోల బంగారానికి సరిపడా నగదు ఇప్పటికే సమకూరిందని, మరో 40 కిలోల బంగారం వివిధ వర్గాల నుంచి అందిందని వివరించారు. మరో 50 కిలోల బంగారాన్ని సేకరించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ప్రధాన ఆలయ ముఖద్వారం, ధ్వజస్తంభం, బలిపీఠాలకు బంగారు తాపడం పనులు చివరిదశలో ఉన్నాయని వివరించారు. చెన్నై స్మార్ట్ క్రియేషన్ సంస్థ పనులపై చర్చించారు. యాదాద్రిలో వీఐపీల కోసం నిర్మించిన 15 ప్రెసిడెన్షియల్ సూట్‌లను ఈ నెల 12న ప్రారంభించనున్నారు. ఉద్ఘాటన నేపథ్యంలో పెద్ద ఎత్తున వచ్చే వీఐపీల వసతి కోసం 15 సూట్‌లను ప్రారంభించనున్నారు. యాదాద్రి కలెక్టరేట్, టీఆర్ఎస్ నూతన భవనాల ప్రారంభం కోసం ఈ నెల 12న వస్తున్న సీఎం కేసీఆర్ యాదాద్రిలో ప్రెసిడెన్షియల్ సూట్లను ప్రారంభించనున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి చెప్పారు.



నమస్తే NRI
RNI APTEL/2010/34498
Vоume:11 FEBRUARY: 2022 Issue: 9

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# ఐఎస్‌బీ విద్యార్థులపై కంపెనీల మోజు

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ కోర్సు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను తమ కంపెనీల్లో చేర్చుకునేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకువచ్చి పోటాపోటీగా వేతనాల ఆఫర్లను ప్రకటించాయి. తమ విద్యార్థులకు అత్యధిక వేతనాలతో పలు బహుళజాతి కంపెనీల్లో కొలువులు దక్కినట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి. తాజాగా ఓ విద్యార్థికి రూ.34 లక్షల వార్షిక వేతనం దక్కినట్లు పేర్కొన్నాయి. హైదరాబాద్ నగరంతోపాటు మొహాలీలో ఉన్న తమ విద్యాసంస్థకు ఈ ఏడాది సుమారు 270 కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపట్టేందుకు ముందుకొచ్చాయని తెలిపాయి. ఆయా కంపెనీలు 2,066 ఉద్యోగాలను ఆఫర్ చేసినట్లు పేర్కొన్నాయి. వీటిలో దేశ, విదేశాలకు చెందిన పలు కార్పొరేట్, బహుళజాతి కంపెనీలుండడం విశేషం. వర్చువల్ విధానంలో చేపట్టిన నియామకాల్లో పలువురు విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక వేతనంతో కొలువులు సాధించినట్లు ప్రకటించాయి. గతేడాది సరాసరిన అత్యధికంగా లభించిన వేతన ప్యాకేజీ రూ.28.21 లక్షలు కాగా.. ఈసారి రూ.34 లక్షలకు పెరగడం విశేషం. పలు రంగాల్లో అగ్రభాగాన ఉన్న కంపెనీలు తమ విద్యార్థులకు కొలువులు ఆఫర్ చేసినట్లు ప్రకటించింది. మేనేజ్‌మెంట్, సాంకేతికత, కన్సల్టింగ్ కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. ఐటీ,అనుబంధ రంగాలకు చెందిన కంపెనీలు సైతం 26 శాతం కొలువులను తమ విద్యార్థులకు ఆఫర్ చేసినట్లు ఐఎస్‌బీ ప్రకటించింది.




# జర్మనీకంపెనీ కేంద్రం ఏర్పాటు హైదరాబాద్‌లో



అంతర్జాతీయ దిగ్గజ సంస్థ, జర్మనీకి చెందిన 'బాష్' హైదరాబాద్‌లో తమ సాఫ్ట్‌వేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. దీని ద్వారా హైదరాబాద్ కేంద్రంగా 3 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ మేరకు కంపెనీ సీనియర్ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'బాష్' సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మొబిలిటీ, ఇండస్ట్రియల్ మాన్యుఫ్యాక్చరింగ్, గృహోపకరణాల రంగంలో ప్రపంచంలోనే దిగ్గజ సంస్థగా 'బాష్'కు పేరున్న విషయాన్ని ట్విట్టర్ ద్వారా కేటీఆర్ గుర్తు చేశారు.

హైదరాబాద్‌లో అద్భుతమైన మౌలిక వసతులతో పాటు మానవ వనరులు ఉన్నాయని, గతంలో ఇక్కడ పెట్టుబడులు పెట్టిన కంపెనీలు అత్యంత వేగంగా విస్తరించాయన్నారు. విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో కేంద్రం ఏర్పాటు చేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలపడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ కంపెనీతో దాదాపు మూడువేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు.

వందేళ్ల క్రితం భారత్‌లో తన కార్యకలాపాలు ప్రారంభించిన బాష్.. 25 ఏళ్ల క్రితం బెంగళూరు కేంద్రంగా ఐటీ కార్యకలాపాలు మొదలు పెట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుకూల విధానాలు, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని హైదరాబాద్ నగరంలో 'బాష్' అడుగుపెట్టడం గొప్ప విషయమని అన్నారు. కాగా, హైదరాబాద్‌లో తమ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి 'బాష్' గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ త్వరలో అధికారిక ప్రకటన చేయనుంది. కేటీఆర్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో బాష్ కంపెనీ సీనియర్ ప్రతినిధి బృందం, సంస్థ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఉపాధ్యక్షులు సుందర రామన్, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.


# ఎపిలో కొత్త జిల్లాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసిన తరువాత నోటిఫికేషన్ జారీ చేశారు. తెలుగు సంవత్సరాది ఉగాదిలోపు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేసి కొత్త జిల్లాలను అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేసింది. పరిపాలనా సౌలభ్యం కోసం, ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రతి లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు వైసీపీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విషయం తెలిసిందే. అందుకు తగ్గట్టుగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ కూడా జారీ చేశారు.

1974 ఏపీ డిస్ట్రిక్ట్ (ఫార్మేషన్) చట్టం ప్రకారం కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. పరిపాలనా సౌలభ్యం.. ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు సహా పలు సంస్కరణలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కీలక అడుగు ముందుకేశారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో గతంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు 26 జిల్లాలుగా పునర్‌వ్యవస్థీకరణ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి జగన్ ఆమోదించారు. ఈ నేపథ్యంలో జిల్లాలను పునర్‌వ్యవస్థీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదనలపై ప్రజలు, ప్రజాసంఘాల నుంచి ఫిబ్రవరి 26 వరకు అభిప్రాయాలను స్వీకరించనున్నారు. ఆ తర్వాత ప్రజాభిప్రాయం మేరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ కానుంది. తెలుగు సంవత్సరాది ఉగాది నుంచి అంటే ఏప్రిల్ 2వతేదీ నుంచి కొత్త జిల్లాల్లో పరిపాలన ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పాలనా సౌలభ్యం, సత్వర సేవల కోసం లోక్‌సభ నియోజక వర్గానికి ఒక జిల్లాను ఏర్పాటు చేయాలని గతంలో ప్రణాళిక సంఘం సిఫార్సు చేసింది. ఇదే ప్రాతిపదికన ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాలు జిల్లాలను పునర్‌వ్యవస్థీకరించాయి. తెలంగాణ రాష్ట్రం కూడా జిల్లాలను పునర్వ్యవస్థీకరించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై సుదీర్ఘ కసరత్తు చేసింది.

మన్యం విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటం జరిపిన ప్రాంతాన్ని ఆయన పేరుతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎన్నో దశాబ్దాల నుంచి ఉంది. దాన్ని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇప్పుడు పాడేరు కేంద్రంగా అరకు ప్రాంతాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పాటు చేశారు. అదే సమయంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలను కొనసాగించారు. తూర్పుగోదావరి జిల్లాలోని కోనసీమ ప్రాంతం ప్రత్యేకతను తెలియజెప్పేలా కోనసీమ జిల్లా ఏర్పాటు చేసి, అక్కడి ప్రజల మనోభావాలను గౌరవించింది ప్రభుత్వం. గోదావరి జిల్లాల ప్రాశస్త్యం దెబ్బ తినకుండా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను పునర్వ్యస్థీకరించింది. రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాగా, నర్సాపురం పార్లమెంటును భీమవరం కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లాగా మార్చి వాటి ప్రాధాన్యతను కొనసాగించింది. ఈ జిల్లాలు గోదావరి తీర ప్రాంతాలు.




ఎన్టీఆర్ జన్మించిన కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చాలాకాలం నుంచి ఉన్నా ఆచరణలోకి రాలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెడతామని ప్రకటించారు. ఆ మాట నిలబెట్టుకుంటూ విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాగా ఏర్పాటు చేశారు. ఇది మంచి నిర్ణయమనే అభిప్రాయం వ్యక్తమవు తోంది. మరోవైపు మచిలీ పట్నాన్ని కృష్ణా జిల్లాగా కొనసాగిస్తూ దాని చారిత్రక ప్రాధాన్యతను ప్రభుత్వం నిలబెట్టింది. గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం ప్రత్యేకతను నిలబెడుతూ ప్రత్యేక జిల్లా చేయాలని అనేక ఉద్యమాలు జరిగాయి. ఇప్పటివరకు ఎవరూ అక్కడి ప్రజల డిమాండ్‌ను పట్టించు

కోలేదు. ఇప్పుడు పల్నాటి పౌరుషాన్ని ప్రతిబింబించేలా నర్సరావుపేట కేంద్రంగా పల్నాడు జిల్లాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బాపట్లను జిల్లాగా చేయాలనే డిమాండ్ సుదీ-ర్ఘకాలంగా ఉంది. ఆ కల ఇప్పుడు నెరవేరింది. పుట్టపర్తి ప్రాంతానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చిన సత్య సాయిబాబాను స్మరిస్తూ శ్రీసత్యసాయి జిల్లాను ఏర్పాటు చేసింది. తిరుపతి కేంద్రంగా బాలాజీ జిల్లా ఏర్పాటు ద్వారా ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించింది. తిరుపతి వేంకటేశ్వరస్వామిని స్మరించేలా బాలాజీ జిల్లా ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రముఖ వాగ్గేయకారుడు అన్నమయ్య నడయాడిన ప్రాంతం రాయచోటి. ఆ ప్రాంతాన్ని అన్నమయ్య పేరుతోటే అన్నమయ్య జిల్లాగా ఏర్పాటు చేసి ఆయన కీర్తిని మరింతగా ఇనుమడింపజేసింది.

కాగా కొన్ని ప్రాంతాల్లో తమ జిల్లాల పేర్లను మార్చాలని కోరుతూ ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చేస్తున్నారు. మరోవైపు తమ ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేయాలని మరికొన్ని చోట్ల కోరుతున్నారు.




నమస్తే NRI

World Digital News Portal For NRI Telugus

# బే ఏరియాలో ఎఐఎ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని 38కి పైగా ఉన్న అసోసియేషన్‌లతో కలిసి అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ (ఎఐఎ) 73వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించింది. కోవిడ్ మహమ్మారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈవెంట్ లైవ్ యూట్యూబ్ ద్వారా ఈ వేడుకలను ప్రసారం చేశారు.

ఈ సంవత్సరం థీమ్ "75వ సంవత్సరం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్". జాతీయ గీతాలాపనలతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కాన్సుల్ జనరల్ రాయబారి డా. టీవీ నాగేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, బే ఏరియాలో భారతీయ సంతతికి చెందిన కమ్యూనిటీకి అసోసియేషన్‌లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. స్థానిక కమ్యూనిటీలతో భారతీయ కమ్యూనిటీలు సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక సంబంధాలను బలపరుచుకునేలా వ్యవహరించడం వల్ల భారత్ – అమెరికా మధ్య బంధం మరింతగా బలపడిందని ఆయన చెప్పారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, యుఎస్ పురాతన ప్రజాస్వామ్య దేశంగా ఉందని, ఈ రెండు దేశాలు కలిసి బహుళ సమాజాలను, తాము ఎంచుకున్న ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా కమ్యూనిటీ అభివృద్ధికి పాటుపడుతున్నాయని చెప్పారు.




ఈ వేడుకల్లో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, అధికారులు భారతీయ కమ్యూనిటీకి తమ శుభాకాంక్షలను, సందేశాన్ని అందించారు. సెనేటర్ డేవ్ కోర్టేస్, (ఎస్‌డి15), అసెంబ్లీ సభ్యుడు బిల్ క్విర్క్ (ఎడి20), అసెంబ్లీ సభ్యుడు యాష్ కల్రా, (ఎడి 27), అసెంబ్లీ సభ్యుడు అలెక్స్ లీ (ఎడి 25), అలమెడ కౌంటీ సూపర్‌వైజర్ డేవిడ్ హౌబెర్ట్, శాంటా క్లారా కౌంటీ సూపర్‌వైజర్ ఒట్టో లీ, ఓక్లాండ్ మేయర్ లిబ్బి షాఫ్, సన్నీవేల్ మేయర్ లారీ క్లైన్, ఫ్రీమాంట్ వైస్ మేయర్ రాజ్ సాల్వాన్, శాన్ రామన్ వైస్ మేయర్ శ్రీధర్ వెరోస్, శాంటా క్లారా వైస్ మేయర్ సుధాన్షు జైన్, శాంటా క్లారా కౌన్సిల్ సభ్యుడు కెవిన్ పార్క్ తదితరులు కమ్యూనిటీకి శుభాకాంక్షలు అందించి ప్రసంగించారు.

కార్యక్రమంలో ఎఐఎలోని అసోసియేషన్ ప్రతినిధులు కూడా ప్రసంగించి శుభాకాంక్షలు అందజేశారు. తరంగిణి స్కూల్ ఆఫ్ కథక్ డ్యాన్స్, ఏరోడాన్స్, బే ఏరియా నృత్య గురుకుల్ కు చెందిన విద్యార్థులు బాలీవుడ్ నృత్య ప్రదర్శనలతో అలరించారు. బే ఏరియా గాయకులు శ్రీధర్ గణపతి, బాలాజీ తమిరిస, శేష ప్రసాద్ ఈ సందర్భంగా దేశభక్తి గీతాలను, బాలీవుడ్ పాటలను పాడారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తానా సోలారు లైట్స్ పంపిణీ

తానా ఫౌండేషన్, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, గోపాలపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వంద సోలారు లైట్స్ సామినేని నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాబోయే వేసవి కాలం కరెంటు కోతలు, చదువులకు ఆటంకం కలగకుండ వుండేందుకు తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, ఉపాధ్యాయులు బండి నాగేశ్వరరావు గార్లు చేసిన ఈ ప్రయత్నాన్ని విద్యార్థుల తల్లి, తండ్రులు, పాఠశాల సిబ్బంది వీరి సేవలను కొనియాడారు.

## తెలుగు ఆచార్యులు త్రివిక్రమ్ రెడ్డికి పురస్కారం



అమెరికాలో తెలుగు ఆచార్యుడికి అరుదైన అవార్డు లభించింది. న్యూజెర్సీలో ఉంటున్న త్రివిక్రమ్ రెడ్డి భానోజీ పాలకు న్యూజెర్సీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.జె.ఐ.టీ) ఎక్సలెన్స్ ఆఫ్ టీచింగ్ పురస్కారాన్ని ప్రకటించింది. మెకానికల్ విద్య బోధనలో అత్యుత్తమ ఆధ్యాపకుడని ఆయన సేవలను ప్రశంసించింది. మెషిన్ డిజైన్, మెకానికల్ సిస్టమ్ డిజైన్ తో పాటు స్ట్రెస్ ఎనాలిసిస్ కూడా చక్కగా బోధించే త్రివిక్రమ్ రెడ్డి ఎన్.జె.ఐ.టీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రేట్ మై ప్రొఫెసర్ అని ఇచ్చే ర్యాంకింగ్లో కూడా టాప్ రేటింగ్ వచ్చిన ప్రొఫెసర్‌గా నిలిచారు మన తెలుగు బిడ్డ త్రివిక్రమ్ రెడ్డి. ఇది యావత్ తెలుగుజాతి గర్వించే విషయం.ఒక వైపు విద్యా బోధన కొనసాగిస్తూనే మరో వైపు బెక్టన్ డికిన్సన్ కంపెనీలో రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ స్టాఫ్ ఇంజనీరుగా కూడా త్రివిక్రమ్ రెడ్డి సేవలందిస్తున్నారు. రోగులకు మందులను సరఫరా చేసేందుకు సరికొత్త పరికరాలను కూడా త్రివిక్రమ్ రెడ్డి రూపొందించారు. ఇలా తాను రూపొందించిన ఏడు పరికరాలకు పేటెంట్లను సాధించారు. తాజాగా ఎన్.జె.ఐ.టీ వారి ఎక్స్ లెన్స్ ఆఫ్ టీచింగ్ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని త్రివిక్రమ్ రెడ్డి తెలిపారు.

# 27వ వంగూరి ఉగాది ఉత్తమ రచనల పోటీలు

“శుభకృతు” నామ సంవత్సర ఉగాది (ఏప్రిల్ 1, 2022) సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు అంతర్జాతీయ స్థాయిలో 27వ ఉగాది ఉత్తమ రచనల పోటీ నిర్వహిస్తున్నారు. స్నేహపూర్వకమైన ఈ “పోటీ కాని పోటీలో” రెండు విభాగాలు ఉన్నాయి.

**ప్రధాన విభాగం**

భారతదేశం మినహా విదేశాలలో ఉన్న తెలుగు రచయితల నుండి నూతన, అముద్రిత రచనలని ఈ పోటీకి ఆహ్వానిస్తున్నాం. ఉత్తమ కథానిక: (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: US$116 ఉత్తమ కవిత: (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: US$116

“మొట్టమొదటి రచనా విభాగం” –ప్రపంచ వ్యాప్తంగా కథ, కవితలూ వ్రాద్దామని కుతూహలం ఉన్నా, చిన్న, చిన్న ప్రయత్నాలు చేసినా, ఏదో ఒక కారణం చేత తమ రచనలను ఎక్కడా ప్రచురించని సరి కొత్త రచయితలని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ ప్రత్యేకమైన పోటీలు నిర్వహిస్తున్నాం. తరాల తారతమ్యం లేకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక రచయితలను ఈ “పోటీ” లో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాం.

**“నా మొట్టమొదటి కథ”: (ఉత్తమ కథ):** US$ 116 **“నా మొట్టమొదటి కవిత”: (ఉత్తమ కవిత):** US$116

**అన్ని పోటీలకీ ముఖ్య గమనికలు**

ఒకే రచయిత ఒక్కొక్క ప్రక్రియకి ఒక రచన మాత్రమే పంపించ వచ్చును. వీలయినంత వరకూ అన్ని రచనలూ యూనికోడ్ (గౌతమి ఫాంట్స్) లో మాత్రమే పంపించాలి. చేతివ్రాతలో కథలు పదిహేను పేజీల లోపు, కవితలు ఐదు పేజీలు లోపుగా ఉండాలి. పిడిఎఫ్, జెపిజిలలో పంపించినా ఆమోదయోగ్యమే.

తమకు నచ్చిన ఇతివృత్తం రచయితలు ఎన్నుకోవచ్చు.

రచయితల అముద్రిత స్వీయ రచనలు మాత్రమే పరిశీలనకు స్వీకరించబడతాయి. స్వంత బ్లాగులు, స్వంత వెబ్ సైట్స్ మొదలైన వాటిల్లో ప్రచురించుకున్న రచనలు పరిగణించ బడవు. ఈ మేరకు హామీ పత్రం రచనతో బాటు విధిగా జత పరచాలి. “మొట్టమొదటి కథ” మరియు “మొట్టమొదటి కవిత” పోటీలో పాల్గొనే వారు తమ రచనలు మొట్ట మొదటి రచనలు అని హామీ పత్రంలో పేర్కొనాలి.

బహుమతి పొందిన రచనలూ, ప్రచురణ కి అర్హమైన ఇతర రచనలూ కౌముది.నెట్ లోనూ, మధురవాణి. కామ్, తదితర పత్రికలలోనూ ఆయా సంపాదకుల వీలుని బట్టి, కేవలం వారి నిర్ణయానుగుణంగా మాత్రమే ప్రచురించబడతాయి. విజేతల వివరాలు ఉగాది పండుగ నాడు (ఏప్రిల్ 1, 2022) కాని, అంతకు ముందు కానీ ప్రకటించబడతాయి. కాపీ రైట్స్ ఆయా రచయితలవే అయినా, ఆ ఈ తేదీ లోపుగా పోటీకి పంపిన రచనలను రచయితలు ఇంకెక్కడా ప్రచురించ కూడదు. విజేతల ఎంపికలో న్యాయ నిర్ణేతలదీ, ఇతర విషయాలలో నిర్వాహకులదే తుది నిర్ణయం.

**రచనలు పంపాల్సిన తుది గడువు మార్చి 15,2022**

**మీ రచనలు పంపాల్సిన ఇ-మెయిల్**

sairacha@gmail.com& vangurifoundation@gmail.com

**వంగూరి చిట్టెన్ రాజు,**

**శాయి రాచకొండ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా**

**ఫోన్: 832 594 9054**



# ఆదినారాయణ కుటుంబాన్ని ఆదుకున్న ఎన్నారైలు

గత డిసెంబర్ నెలలో కర్నూలు నగరం నుండి శబరిమల యాత్రకు బయలుదేరి గమ్యం చేరుకునేలోపు కేరళ రాష్ట్రంలోని శివకోయిల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్నూలు నగరానికి చెందిన ఆదినారాయణ కుటుంబానికి ఎన్నారైలు రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆదినారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాల్సిందిగా కర్నూలు ఎన్నారై ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి రవి కోరిన వెంటనే పలువురు ఎన్నారైలు ముందుకు వచ్చి సహాయం అందించారు. ఎన్నారైలు అందించిన సహాయాన్ని కర్నూలు సిటీ డీఎస్పీ కేవీ మహేష్ ద్వారా ఆదినారాయణ కూతురు రేఖకు అందించారు. ఆదినారాయణ కుటుంబానికి అండగా ఉంటామని, కూతురు రేఖ చదువుకు సహకారం అందిస్తామని కర్నూలు ఎన్నారై ఫౌండేషన్ కోఆర్డినేటర్ ముప్పా రాజశేఖర్ తెలిపారు. సీఐ తబరేజ్ మాట్లాడుతూ సహాయం అందించిన ఎన్నారైల సేవానిరతిని కొనియాడారు.

# తానా చేయూత...80మందికి స్కాలర్‌షిప్‌ల పంపిణీ

‘తానా చేయూత’ కార్యక్రమంలో భాగంగా తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, ఐశ్వర్య శ్యామ్‌రాజ్ సౌజన్యంతో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో సుమారు 80 మందికి పైగా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. జనవరి 20న జరిగిన కార్యక్రమంలో స్కాలర్‌షిప్‌లు అందుకున్న వారిలో డిగ్రీ విద్యార్థులు ఉన్నారు. మొత్తం 83 మంది విద్యార్థుల్లో 45 మందికి గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌ల పంపిణీ జరుగుతోంది. వీరిని కూడా మరోసారి ఎంపిక చేసి స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పడాల ట్రస్ట్ చైర్మన్ సూర్య పడాల మాట్లాడుతూ తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ప్రతి ఒక్కరికీ



# ఘనంగా టాంటెక్స్ సంక్రాంతి సంబరాలు 2022

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం వారు సంక్రాంతి సంబరాలు జనవరి 29 న శనివారం, డల్లాస్ లోని మార్ తోమా ఈవెంట్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ ఉమా మహేష్ పార్నపల్లి మరియు సమన్వయ కార్యకర్త ఉదయ్ కిరణ్ నిడిగంటి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. సంస్థ 2021 సంస్థఅధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ అన్నపూర్ణ పాలేటి ప్రసంగిస్తూ ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు మరియు సాంకేతిక శిక్షణలు జూం ద్వారా ఈ కరోనా సమయంలో చేయటం జరిగినట్లు తెలిపారు. అంతే కాక 2022 పాలక మండలికి తన వంతు సహాయము ఎప్పుడూ ఉంటుంది అని తెలిపారు.

2022 సంవతర్సపు సంస్థఅధ్యక్షుడు శ్రీ ఉమా మహేష్ పార్నపల్లి ప్రసంగిస్తూ "ఈ ఏడాది మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లలకు ఆటల పోటీలు, సాహిత్య సమ్మేళనాలు నిర్వహించ తలచాము" అని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ బృందాన్ని ఒక చక్కటి గేయంతో సభ కు పరిచయం చేసారు. ఉత్తరాధ్యక్షుడుగా శరత్ రెడ్డి ఎర్రం, ఉపాధ్యక్షులుగా సతీష్ బండారు, కార్యదర్శిగా సురేష్ పఠనేని, కోశాధికారిగా సుబ్బారెడ్డి కొండు, సంయుక్త కోశాధికారిగా భాను ప్రకాష్ వెనిగళ్ల ను పరిచయం చేసారు. పాలక మండలి అధిపతి వెంకట్ ములుకుట్ల గారు మరియు ఉపాధిపతి అనంత్ మల్లవరపు ప్రసంగిస్తూ, అందరికి 2022 నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన శ్రీనివాసులు బసాబత్తిన, మధుమతి వైశ్యరాజు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను గుర్తు చేసుకుంటూ పిండి వంటలు, గొబ్బెమ్మలు, గాలి పటాలు, ఎద్దుల పోటీలు, హరిదాసులు, గంగిరెద్దులు గురించిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

సంక్రాంతి సంబరాలను చిన్నారులు సాహితీ వేముల, సింధూర వేముల వినాయకుడి మీద ప్రార్ధనా గీతంతో మొదలుపెట్టారు. కూచిపూడి కళాక్షేత్రకు చెందిన పిల్లలు సూర్య భగవానుడికి తమ కూచిపూడి నృత్యం ద్వారా ఆదిత్య పుష్పాంజలి సమర్పించారు. లాస్య సుధా అకాడమీ, గురు పరంపర స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, సాయి నృత్య అకాడమీ స్కూల్ ఆఫ్ కూచిపూడికి చెందిన చిన్నారులు కూచిపూడి నృత్యం ద్వారా అన్నమయ్య కీర్తనలకు, వందేమాతరంకు నర్తించారు. లాస్య సుధా అకాడమీకి చెందిన చిన్నారులు భరతనాట్యంతో "సరసిజాక్షులు – కృష్ణ శబ్దం"ను ప్రదర్శించారు. కార్తి గ్రూప్, యూ డాన్స్ టీం, దేశి ఇల్యూషన్ గ్రూప్ కి చెందిన పిల్లలు తెలుగు సినీచిత్ర గీతాలకు నర్తించి అందరినీ అలరించారు. డాలస్ కి చెందిన కళాకారులు ప్రభాకర్ కోట, చక్రపాణి కుందేటి, శారద చిట్టిమల్ల, స్నిగ్ధ ఏలేశ్వరపు తమ పాటలతో అందరినీ ఉర్రూతలూగించారు. కొత్తగా భాద్యతలు స్వీకరించిన సాంస్క్రుతిక కార్యదర్శి శ్రీమతి మాధవి లోకిరెడ్డి యెంతో నేర్పుగా సమయస్ఫూర్తితో కార్యక్రమాలని ముందుకు నడిపించారు.

కార్యక్రమ సమన్వయ కర్త ఉదయ్ కిరణ్ నిడిగంటి, పోషక దాతల గురించి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు.







# హెచ్-1బి వీసాకు మార్చి 1 నుంచి 23లోగా దరఖాస్తు చేసుకోండి

2023 ఆర్థిక సంవత్సరానికి హెచ్1 బి వీసాల కోసం ప్రారంభ రిజిస్ట్రేషన్లు మార్చి 1న ప్రారంభమవుతాయి. ఈ ప్రక్రియ మార్చి 23 వరకు కొనసాగుతుందని అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఒక ప్రకటనలో తెలిపింది. దరఖాస్తుదారులు, ప్రతినిధులు గడువులోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లను పూర్తి చేసి సమర్పించాలని, ఈ మధ్య కాలంలో దరఖాస్తు దారులు, ప్రతినిధులు(పిటిషనర్ తరపున వీసాకోసం అప్లయ్ చేసే వారు) ఆన్ లైన్ ద్వారా హెచ్-1బీ వీసాకోసం రిజిస్ట్రేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. మార్చి 18 నాటికి తగినంత సంఖ్యలో రిజిస్ట్రేషన్‌లు వస్తే, ర్యాండంగా రిజిస్ట్రేషన్‌లను ఎంచుకుని, వినియోగదారులు myUSCIS ఆన్‌లైన్ ఖాతాల ద్వారా నోటిఫికేషన్ పంపుతామని డిపార్ట్‌మెంట్ పేర్కొంది. అర్హత గల హెచ్1బి క్యాప్-సబ్జెక్ట్ దరఖాస్తుదారులు, లేదా వారి ప్రతినిధులు ఎంపిక ప్రక్రియ కోసం ఎలక్ట్రానిక్ పద్ధతిలో నమోదు చేసుకోవడానికి myUSCIS ఆన్‌లైన్ ఖాతాను ఉపయోగించాలి. ప్రతి లబ్దిదారుని తరపున సమర్పించిన ప్రతి రిజిస్ట్రేషన్ కోసం సంబంధిత పది డాలర్ల రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించాలి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తర్వాత ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ ఒక కన్ఫర్మేషన్ నంబర్‌ను కేటాయిస్తుంది. అయితే ఈ నంబర్ దరఖాస్తుదారుల రిజిస్ట్రేషన్ల స్థితిని ట్రాక్




చేయడానికి కాదు. 2023 ఆర్థిక సంవత్సరం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి హెచ్-1బీ క్యాప్ కోసం ఓ ప్రత్యేక సంఖ్యను కేటాయించనున్నట్లు యూఎస్‌సీఐఎస్ తెలిపింది. ఈ నంబర్‌ను ఉపయోగించి రిజిస్ట్రేషన్ ను ట్రాక్ చేయొచ్చని పేర్కొంది. దరఖాస్తు స్టేటస్‌ను మాత్రం ఈ నంబర్ ద్వారా ట్రాక్ చేయలేరని స్పష్టం చేసింది.అమెరికాలో పని చేయాలంటే విదేశీయులకు హెచ్-1బీ వీసా తప్పనిసరి. పరిమితకాలంతో ఈ వీసాను అమెరికా ఇస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లోని టెక్ నిపుణులు హెచ్-1బీ వీసా కోసం ఎదురు చూస్తుంటారు. వారిలో ఇండియా మొదటి స్థానంలో ఉంటుంది. ఆ తర్వాతి స్థానంలో చైనా ఉంది. ఈ వీసా కార్యక్రమం ద్వారా యుఎస్ కంపెనీలు భారతీయులను నియమించుకోవచ్చు. అమెరికాలో అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో 65,000 హెచ్-1బి వీసాలు జారీ చేయగా, 20,000 వీసాలు యుఎస్ మాస్టర్స్ డిగ్రీ హోల్డర్ల కోసం రిజర్వ్ చేశారు. 2021 ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బి వీసాలను అందుకున్న వారిలో అమెజాన్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, కాగ్నిజెంట్ ఉద్యోగులు ఎక్కువగా ఉ న్నారు.

# మహిళా సాధికారితపై 'నాట్స్' వెబినార్

అమెరికాలో తెలుగు జాతికి అండగా నిలుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'నాట్స్' తాజాగా మహిళా సాధికారితపై దృష్టి సారించింది. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడం కుటుంబానికి ఎంతో కీలకమనే విషయాన్ని మహిళలకు వివరించడంతో పాటు వారిలో ఆర్థిక చైతన్యం తీసుకొచ్చేందుకు వరుస కార్యక్రమాలు చేపట్టేందుకు నాట్స్ బోర్డ్ ఛైర్ పర్సన్ అరుణ గంటి చొరవతో నడుంబిగించారు. ఈ క్రమంలోనే మహిళల కోసం జనవరి




29న తొలి ఆన్‌లైన్ వెబినార్ నిర్వహించారు. మహిళా సాధికారిత సంస్థ వ్యవస్థాపకులు, టెక్నాలజీ సొల్యూషన్స్ అండ్ ఐటీ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ దుర్గా ప్రశాంతి గండి ఈ వెబినార్‌కు ముఖ్య అతిధిగా విచ్చేసి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వివాహితలు పెళ్లయిన దగ్గర నుంచే ఎలా ఆర్థిక అప్రమత్తత కలిగి ఉండాలి. ప్రమాదవశాత్తుఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబాన్ని ఆర్థికంగా ఎలా సురక్షితంగా ఉంచుకోవాలి, ఆర్థిక అంశాలపై మహిళలకు అవగాహన ఎందుకు అత్యంత అవసరం అనే విషయాలను ఈ వెబినార్‌లో సవివరంగా వివరించారు. మాధవి దొడ్డి ఈ వెబినార్ కు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఆర్థిక భద్రత గురించి మహిళలు ఖచ్చితంగా తెలుసుకోవడంతో పాటు దానిని సాధించడం కోసం పాటించాల్సిన పద్ధతులపై కూడా అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని నాట్స్ బోర్డ్ ఛైర్ పర్సన్ అరుణ గంటి అన్నారు. మహిళలను ఆర్థిక అంశాలపై చైతన్యం చేసేందుకు వరుస వెబినార్స్ తో నాట్స్ తన వంతు కృషిచేస్తుందని ఆమె తెలిపారు.వందల మంది తెలుగు మహిళలు ఆన్‌లైన్ ద్వారా ఈ వెబినార్‌లో పాల్గొన్నారు. ఆర్థికఅంశాలపై తమకు తెలియని ఎన్నో విషయాలను తెలుసుకునేలా చేసినందుకు నాట్స్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన జయశ్రీ పెద్దిభొట్ల, లక్ష్మి బొజ్జ, జ్యోతి వనం, శృతి అక్కినేని లను నాట్స్‌అధ్యక్షులు శేఖర్ అన్నే ప్రత్యేకంగా అభినందించారు.

# పాన్ ఇండియా స్టార్లు...మనవాళ్ళే







భారత సినీ పరిశ్రమలో తెలుగు సినిమా ఆధిపత్యం కనిపిస్తోంది. 'బాహుబలి' చిత్రంతో దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి భాష అడ్డంకులు తొలగించగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ టాలీవుడ్ స్టార్స్ - ఫిలిం మేకర్స్ అందరూ అదే బాటలో నడుస్తున్నారు. జాతీయస్థాయిలో ప్రేక్షకులను మెప్పించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ప్రస్తుతానికైతే ఇండస్ట్రీలో ఇద్దరు మాత్రమే పాన్ ఇండియా స్టార్లుగా గుర్తింపు తెచ్చుకున్నారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కు 'బాహుబలి' చిత్రంతో పాన్ ఇండియా లెవల్ లో క్రేజ్ వచ్చింది. దీన్ని నిలబెట్టుకునేలా అదే స్థాయిలో సినిమాలు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే 'రాధే శ్యామ్' సినిమా రిలీజ్ కు రెడీ అయింది. రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియాడికల్ లవ్ డ్రామా మార్చి 11న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక ఓం రౌత్ డైరెక్షన్ లో రామాయణం నేపథ్యంలో చేస్తున్న మైథాలజీ మూవీ 'ఆది పురుష్' షూటింగ్ పూర్తి చేసుకుంది. నాగ్ అశ్విన్ తో చేస్తున్న పాన్ వరల్డ్ 'ప్రాజెక్ట్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న 'సలార్' సినిమాలు సెట్స్ మీదున్నాయి. దీని తర్వాత సందీప్ వంగాతో 'స్పిరిట్' అనే సినిమా చేయనున్నారు. ఇదే క్రమంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రభాస్ ఓ మూవీ కమిట్ అయ్యారు. అలానే డీవీవీ దానయ్య నిర్మాణంలో మారుతి దర్శకత్వంలో 'రాజా డీలక్స్' అనే సినిమా చేయనున్నారని టాక్ వినిపిస్తోంది.

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కూడా ప్రభాస్ దారిలోనే వెళ్తున్నారు. ఇటీవల వచ్చిన 'పుష్ప: ది రైజ్' సినిమా బన్నీకి నేషనల్ వైడ్ పాపులారిటీ తెచ్చిపెట్టింది. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎవరూ ఊహించని రీతిలో క్రేజ్ ఏర్పడింది. మేకర్స్ చెప్తున్న లెక్కల ప్రకారం 'పుష్ప' పార్ట్-1 ప్రపంచ వ్యాప్తంగా 365 కోట్లు వసూలు చేయగా.. అందులో హిందీ వెర్షన్ ఒక్కటే వంద కోట్లకు పైగా రాబట్టిందని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు రెండో భాగం మీద అందరి దృష్టి పడింది. సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప: ది రూల్' సినిమా కోసం అల్లు అర్జున్ రెడీ అవుతున్నారు. మొదటి భాగానికి మించి ఉండేలా దీన్ని ప్లాన్ చేస్తున్నారు. అలానే భవిష్యత్ లో బన్నీ చేసే సినిమాలన్నీ పాన్ ఇండియా స్థాయిలో ఉ ఒడనున్నాయి. నేషనల్ వైడ్ క్రేజ్ ని కాపాడుకునేలా కథలను దర్శకులను లైన్ లో పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. త్వరలోనే స్టార్ హీరో తదుపరి ప్రాజెక్ట్స్ మీద క్లారిటీ రానుంది. ఏదేమైనా ప్రస్తుత బాక్సాఫీస్ లెక్కల్ని తీసుకుంటే ప్రభాస్ - అల్లు అర్జున్ మాత్రమే పాన్ ఇండియా సూపర్ స్టార్లుగా గుర్తించబడ్డారు. ఇప్పటికే పాన్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న రాజమౌళి తాజాగా దర్శకత్వం వహించిన 'ఆర్.ఆర్.ఆర్' సినిమాపై దేశమంతటా అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇండియాలోనే ఈ మూవీ అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందంటే ఏకైక కారణం రాజమౌళి. మార్చి 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# భీమ్లా నాయక్‌పై అందరి దృష్టి



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా సినిమా భీమ్లా నాయక్‌పై అటు పరిశ్రమలో, ఇటు ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తొలిసారిగా పవన్‌తో కలిసి రానా నటిస్తున్న ఈ సినిమాని సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగ వంశీ నిర్మిస్తుండగా దీనిని యువ దర్శకుడు సాగర్ కె చంద్ర ఎంతో అద్భుతంగా తీస్తున్నట్లు సమాచారం. మలయాళంలో విజయవంతం అయిన అయ్యప్పనుం కోషియం మూవీకి రీమేక్ గా తెరకెక్కుతున్న భీమ్లా నాయక్ లో టైటిల్ రోల్ ని పవన్ కళ్యాణ్ పోషిస్తుండగా డ్యానియేల్ శేఖర్ పాత్రలో రానా కనిపించనున్నారు. నిత్యామీనన్, సంయుక్త మీనన్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ మూవీకి థమన్ సంగీత దర్శకుడు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్, స్క్రిప్ట్ అందిస్తున్న ఈ మూవీని కరోనా పరిస్థితుల తగ్గుదలని బట్టి ఈనెల 25న లేదా ఏప్రిల్ 1న రిలీజ్ చేయనున్నట్లు ఇటీవల చిత్ర యూనిట్ ప్రకటించింది. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం భీమ్లా నాయక్ మూవీ మొత్తంగా రూ. 100 కోట్లకు పైగా అన్ని ప్రాంతాల బిజినెస్ చేసిందని చెబుతున్నారు. చాలా ఏరియాల్లో ఈ సినిమా భారీ ధరకు అమ్ముడైందని, తప్పకుండా వకీల్ సాబ్ తరువాత పవన్ నుండి వస్తున్న ఈ భీమ్లా నాయక్ మూవీ కూడా సూపర్ హిట్ కొట్టడం ఖాయం అని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.



# త్రివిక్రమ్‌తో మహేశ్ బాబు 28వ చిత్రం ప్రారంభం

ముచ్చటగా మూడోసారి దర్శకుడు త్రివిక్రమ్ తో మహేష్ బాబు తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి సంబంధించి పూజా కార్యక్రమాలు రామానాయుడు స్టూడియోలో ఘనంగా జరిగింది. కాగా మహేశ్ భార్య నమ్రతా శిరోద్కర్ చేతుల మీదుగా సినిమాను ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి ఆమె క్లాప్ కొట్టారు. మహేశ్ కు జోడీగా.. పూజా హెగ్డే నటించనుంది. మహర్షి తర్వాత ఆమె మరోసారి మహేశ్ తో నటించనున్నది. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో మొదలు కానుంది. ఈ సినిమాను హారికా హాసినీ క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. తమన్ సంగీత సమకూరుస్తున్న ఈ సినిమాపై మహేశ్ కూడా కామెంట్ చేశాడు. మరో కొత్త చాప్టర్ మొదలైందంటూ ట్వీట్ చేశాడు.



ఆంధ్రప్రదేశ్ లో సినిమా టికెట్ ధరల పెంపు, భారీ బడ్జెట్ చిత్రాలకు రాయితీలు.. ఇలా పలు అంశాలపై ముఖ్యమంత్రి జగన్‌తో తాము జరిపిన చర్చలు సఫలీకృత మైనట్లేనని గురువారం సినీ ప్రముఖులు మీడియా సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. చిరంజీవి, మహేశ్‌బాబు, ప్రభాస్, కొరటాల శివ, రాజమౌళి, పోసాని కృష్ణ మురళీ, అలీ, ఆర్.నారాయణ మూర్తి వంటి సినీ ప్రముఖులు సినీ పరిశ్రమ ఎదుర్కొంటోన్న ఇబ్బందుల గురించి సీఎంకు వివరించారు. తమ ప్రతిపాదనలు వెల్లడించారు.

# క్రేజీ హీరోయిన్ రష్మిక



టాలీవుడ్‌లో ఇప్పుడు రష్మిక ఫుల్ బిజీగా కనిపిస్తోంది. టాప్ స్టార్‌లందరితో నటించిన రష్మికకు అటు టాలీవుడ్‌లోనే కాదు...ఇటు బాలీవుడ్‌లో కూడా సినిమా ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఛలో అనే చిన్న చిత్రంతో బ్లాక్ బస్టర్ కొట్టిన ఈ భామ తరువాత చిత్రాలతో క్రేజీ స్టార్ గా మారిపోయింది. బాలీవుడ్ లో అమితాబ్ అంతటి బిగ్ స్టార్ తో కలిసి నటించేస్తోందంటే ఆమె హవా ఏ రేంజులో ఉందో అర్థం చేసుకోవచ్చు. సూపర్ స్టార్ మహేష్.. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. విజయ్ దేవరకొండ.. నితిన్.. లతో బ్లాక్ బస్టర్లు కొట్టేసిన రష్మిక మందన తదుపరి క్రేజీగా రామ్ చరణ్ సరసన కూడా నటిస్తోందని చెబుతున్నారు. రామ్ చరణ్ హీరోగా జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించే చిత్రంలో రష్మికను కథానాయికగా ఫైనల్ చేసారని తెలుస్తోంది. యు.వి.క్రియేషన్స్- ఎన్.వి.ఆర్ సినిమా బ్యానర్లపై ఈ సినిమా తెరకెక్కనుండగా అధికారిక ప్రకటన వెలువడింది. ఇక చెర్రీతో ఆఫర్ అనగానే ఎగిరిగంతేసి మరీ రష్మిక అంగీకరించిందట. మరో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ .. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తోనూ భవిష్యత్ ప్రాజెక్టుల్లో రష్మికకు ఆఫర్లు ఉన్నాయన్న గుసగుసా వినిపిస్తోంది. పుష్ప - ది రైజ్ లో శ్రీవల్లీగా మెప్పించిన రష్మిక పుష్ప సీక్వెల్లోనూ నటిస్తున్న సంగతి తెలిసిందే. శర్వానంద్‌తో ఆడవాళ్లు మీకు జోహార్లు, సిద్ధార్థ్ మల్హోత్రాతో మిషన్ మజ్ను, అమితాబ్‌తో గుడ్ బై సినిమాలు కూడా చేస్తోంది. బాలీవుడ్ లోనే మరో రెండు చిత్రాలకు సంతకాలు చేసిందని కూడా చెబుతున్నారు. మొత్తం మీద రష్మిక సినిమాల్లో బిజీ హీరోయిన్‌గా కనిపిస్తోంది.

# మే27న మేజర్ చిత్రం వస్తోంది...

మేజర్ చిత్రం రిలీజ్ డేట్ ని ప్రకటించింది చిత్ర యూనిట్. ఈ చిత్రంలో హీరో అడవిశేషు నటిస్తున్నాడు. 26/11 టెర్రరిస్ట్ దాడిలో తన ప్రాణాలు సైతం లెక్కచేయ కుండాపోరాడిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవిత కథ ఆధారంగా 26/11 బ్యాక్ డ్రాప్ లో వస్తున్న సినిమా మేజర్. శశి కిరణ్ తిక్కా డైరక్షన్ లో తెరకెక్కుతోంది. తాజాగా మేజర్ సినిమా విడుదల తేదీని ప్రకటించింది. మే 27వ తేదీన థియేటర్లలో విడుదల చేసినట్టు తాజాగా ఓ పోస్టర్ విడుదల చేసింది చిత్ర బృందం. కాగా ఫిబ్రవరి 11వ తేదీన మేజర్ సినిమాను థియేటర్లలో వరల్డ్ వైడ్ గా విడుదల చేయాలని మొదట చిత్రబృందం అనుకుంది.




# రీజినల్ రింగ్‌రోడ్డు ఏర్పాటులో పూర్తయిన

## ట్రాఫిక్ సర్వే... భూసేకరణకు కసరత్తు

హైదరాబాద్ నగరానికి మరో మణిహారంగా భావిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణంలో ముందడుగు పడింది. దక్షిణ భాగంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ట్రాఫిక్ సర్వే పూర్తి చేశారు. తొలిదశ పనులకోసం భూసేకరణపై దృష్టి సారించారు.

రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కాబోతోంది. దీని కసరత్తు మొదలైంది. 158.6 కి.మీ. ఈ భాగానికి సమీకరించాల్సిన భూమి ఏయే సర్వే నంబర్లలో ఎంతెంత ఉందన్న వివరాల నమోదు పూర్తయింది. భూసేకరణలో ఇదే తొలి ప్రక్రియ. ఆ వివరాలను పరిశీలించి, కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ అనుమతి తీసుకున్నాక గెజిట్ విడుదల చేయనున్నారు. ఆ తర్వాత భూసేకరణ వివరాలు ప్రజల ముంగిటికి అధికారికంగా రానున్నాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం అనుమతి మంజూరు చేసిన నేపథ్యంలో, ఇటీవలే దాని అలైన్‌మెంట్‌ను కూడా ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ రోడ్డుకు దాదాపు 4,400 ఎకరాల భూమి అవసరమవుతుందని గుర్తించారు. అలైన్‌మెంట్ ఆధారంగా ఈ భూమి ఏయే గ్రామాల పరిధిలో ఎంత అవసరమో ఆ వివరాలతో ఓ నివేదికను తాజాగా సిద్ధం చేశారు. తొలిదశ పనులకు సంబంధించి అధికారులు భూసేకరణపై కసరత్తు చేస్తున్నారు. రింగ్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగేందుకు రెవెన్యూ అధికారులతో ప్రత్యేక అథారిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టగా... భూసేకరణ కోసం మ్యాపింగ్ చేస్తున్నారు. రేఖాంశాలు, అక్షాంశాల ఆధారంగా రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. తొలి దశలో సుమారు 4400 ఎకరాల భూమిని సేకరించనున్నారు. అయితే, పలానా గ్రామం లేదా పట్టణంలోని ఏ ప్రాంతం నుంచి రింగురోడ్డు వెళుతుందనే విషయాలు ఎక్కడా బహిర్గతం కానివ్వడం లేదు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. రెండు భాగాలుగా నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు కోసం మొత్తం 9,215ఎకరాల భూమిని సేకరించనున్నారు. ఇందుకోసం రూ.5వేల కోట్లపైగా ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రస్తు త ప్రతిపాదనల ప్రకారం 340 కిలోమీటర్ల మేర నాలుగు లేన్లతో నిర్మాణం చేపడుతున్నప్పటికీ భవిష్యత్తులో దీన్ని ఎనిమిది లేన్లకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు. అలా గే, జాతీయ రహదారులు కలిసే చోట భారీ బాహ్య వలయాలు నిర్మించనున్నారు. ఇందుకోసం అవసరమైతే మరికొంత భూమిని అదనంగా సేకరించే యోచనలో ఉన్నారు. ల్యాండ్‌పూలింగ్ ద్వారా అదనంగా భూమిని సేకరించి భారీ వెంచర్లు వేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం సైతం ఉంది. భూసేకరణ ప్రక్రియకు ప్రత్యేకంగా ఓ కాంపిటెంట్ అథారిటీని ఏర్పాటు చేయనున్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం 4 జిల్లాల పరిధిలో ఉండనుంది. సాధారణంగా జిల్లా అదనపు కలెక్టర్ (పరిపాలన) ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి భూ సేకరణను పర్యవేక్షిస్తారు. ఈ రోడ్డు విషయంలో జాప్యం ఉండకూడదని అథారిటీని ఏర్పాటు చేస్తున్నారు.




రెండు భాగాలుగా చేపట్టనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి హైదరాబాద్‌కు ఉత్తర ప్రాంతంలోని సంగారెడ్డి– నర్సాపూర్– తూప్రాన్ (మాసాయిపేట)– గజ్వేల్ – ప్రజ్ఞాపూర్– జగదేవ్‌పూర్– భువనగిరి– చౌటుప్పల్ వరకు 158.416 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. దీనికి ఎన్‌హెచ్ 161ఏఏ నంబరింగ్ ఇచ్చారు. ఈ భాగం నిర్మాణానికి రూ.7,512 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. రెండో దశలో హైదరాబాద్‌కు దక్షిణ ప్రాంతంలోని కంది–మన్నెగూడ–రాయ్‌కల్– విఠాయిపల్లి– మాల్ (గొల్లపల్లి) నుంచి చౌటుప్పల్ వరకు 181.87 కి.మీ మేర రీజినల్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం రూ.6,881 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

ఈ రింగ్‌రోడ్డు ఏర్పాటు కారణంగా దీని చుట్టుప్రక్కల భూములకు మంచి డిమాండ్ ఉంటుందని, అటు రియల్ ఎస్టేట్ వర్గాలు, ఇటు ప్రభుత్వం కూడా భావిస్తోంది.

# కమర్షియల్ స్పేస్ డెస్టినేషన్‌గా హైదరాబాద్

హైదరాబాద్ రియల్‌ఎస్టేట్ మార్కెట్ రెసిడెన్షియల్ మార్కెట్‌లోనే కాకుండా కమర్షియల్ సెగ్మెంట్‌లో కూడా దూసుకుపోతోంది. బెంగళూరుకి ప్రత్యామ్నాయంగా కమర్షియల్ డెస్టినేషన్‌గా ఎదుగుతోంది. మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిపోర్ట్ ప్రకారం, ఐటీ, ఐటీ రిలేటెడ్ సెక్టార్ కంపెనీలే కమర్షియల్ స్పేస్‌ను ఎక్కువగా (55 శాతం వాటా) వాడుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, పుణే సిటీలలో కమర్షియల్ స్పేస్‌కు ఎక్కువగా డిమాండ్ ఉందని ఈ రిపోర్ట్ పేర్కొంది. ఈ సిటీలు ఐటీ సెక్టార్‌కు హబ్‌గా మారడంతో ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ పెరుగుతోందని తెలిపింది. ఇప్పటి వరకు లీజుకు తీసుకున్న లేదా అమ్ముడయిన ఆఫీస్ స్పేస్‌లలో 45%--%55 శాతం వాటా హైదరాబాద్, బెంగళూరు, పుణే సిటీలదే ఉందని వివరించింది. హైదరాబాద్‌లో చాలా మంది సౌత్ ఇండియా డెవలపర్లు తమ ప్రాజెక్ట్‌లను విస్తరించడానికి రెడీ అవుతున్నారని ఈ సంస్థ వివరించింది. ఇక్కడ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలంగా ఉండడంతో డిమాండ్ కంటే ఎక్కువ ప్రాజెక్ట్‌లు లాంచ్ అవుతున్నాయని పేర్కొంది..



*Beautiful Investments for Peaceful Life.....*

# Surabhi gardens-2

Warm Welcome to
URBAN FARMING COMMUNITY

## Farms & Resorts @ Kolanupaka

LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

Project by :

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

3rd Floor, Telangana Co Operative Society Building, SBH Colony,
LB Nagar, Hyderabad. Landmark : LB Nagar Metro Station

**OFFICES : TARNAKA | KARMANGHAT | L.B. NAGAR**

**CELL : 98666 67353**

Surabhi Gardens 1 & 2

### Project Highlights

- 40' ft & 30'ft Roads
- Club House
- Swimmingpool
- Children Play Area
- Club House Membership
- Convention Hall
- Plantation Supervision
- 100% Eco Friendly Weather
- Goshala
- Cottages & Restaurant Facility
- Well Designed Parks
- Drip Irrigation System
- 24/7 Security with Fencing
- 100% Vaasthu

### Location Highlights

- 50 Acres Prestigious Mega Farming Land
- 2000 Year Old Historical Jain Mandir
- Famous Sri Someshwara Swamy Temple
- Archeology Museum
- 10 miles drive to Yadagirigutta Temple
- 1.5 kms to Siddipet, Karimnagar Highway
- 5 min. drive to Aler Rly. Station & Bus Stand
- 6 kms from (Warangal-Hyd) Highway
- Close to Engineering & Medical Colleges










Site Original Photo









Site Original Photos



RNI APTEL/ 2010 / 34498


# SAMOOHA PROJECTS PVT LTD

hmda Growing Global APPROVED LAYOUT

APPROVED DTCP APPROVED




## SAMOOHA Central Amazon City
@Meerkhanpet

LP NO: 000276/LO/PLG/HMDA/2021

- Srisailam Highway to Sagar Highway Conncting 100ft Road facing
- Meerkhanpet Village Kandukuru Mandal, R.R. Dist
- Close to Amazon Data Center, 20,000 Employment
- 1.5 KMS to Pharmacity @19,333 Acres
- Pharmacity 6,00,000 Employment
- Near to Eliminedu Aerospace @500 Acres
- HMDA Approved Layout

## SAMOOHA Pharma Avenue
@Nandiwanaparthy

LP NO: 280/2020/H

- 300Mts to Pharma City @ 19,333 Acres
- Close to Amazon Data Center, 20,000 Employment
- Proposed 100ft Road Facing
- Close to Ghanta Foods
- SPOT Registration
- Pharmacity 6,00,000 Employment
- Near to Eliminedu Aerospace @ 500 Acres
- DTCP Approved Layout

## SAMOOHA Golden Gate
@Yacharam

LP NO: 200/2021/HRO/HI

- Nagarjuna Sagar Road Highway Facing Residential Township @ 100 Acrs
- Multiplex, Mall, Commercial Complex, Villas, Open Plots
- Adjacent to Pharma City Gate @ 19,333 Acres
- Near to Amazon Data Center Campus @ 150 Acres
- Near to Eliminedu Aerospace @ 500 Acres
- Near to BDL - Ibrahimpatnam @ 500 Acres
- Near to BEL Company @ 123 Acres

www.samoohaprojects.com | info@samoohaprojects.com